


తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## స్టేట్ రౌండప్
STATE ROUNDUP

గురువారం 22-05-2025 పేజీ :-20

# వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం


-మను ధర్మ సిద్ధాంతాన్ని అమలు పరచడమే బీజేపీ లక్ష్యం

-రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు

-వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ మే 31న భారీ బహిరంగ సభ

**నాగర్ కర్నూల్ :మే 21 ప్రజా జ్యోతి :** వక్ఫ్ సవరణ చటం 2025 రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని వివిధ పార్టీలు,ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు.మను సిద్ధాంతాన్ని అమలు పరచడంలో భాగంగా బీజేపీ ప్రభుత్వం తీసుకున్న చర్యగా వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంటులో పాస్ చేసిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ వక్ఫ్ బచావో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మే నెల 31న నిర్వహించనున్న భారీ బహిరంగసభ నేపథ్యంలో బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని

మిగతా 2లో




# ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు తీసుకెళ్లాలి

- ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాం
- సన్న బియ్యం పంపిణీ పై అపూర్వ స్పందన
- ప్రజా సమస్యలపై ప్రజలకు అండగా నిలబడాలి
- రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ పూర్తి చేశాం
- గౌరవెల్లి కాలువల నిర్మాణం పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు అందిస్తాం
- కాలువల నిర్మాణం ను అడ్డుకునే ప్రయత్నం చేయవద్దు
- స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- అక్కన్నపేట కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం

2లో

# కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం

స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించాలి


మీ అందరి ఆశీర్వాదంతో గెలిచి అనేక కార్యక్రమాలు చేస్తున్న

ఇందిరమ్మ ఇండ్లు, మైనారిటీలకు కుట్టు మిషన్లు ఇస్తున్నాం

కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

11లో



దుర్గం చెరువు గ్రామంలలోవీధి దీపాలను అమర్చిన పంచాయతీ కార్యదర్శి గ్రామ పరిశుద్ధ కార్మికుల చేత ప్రతి ఒక్కవాడల్లోని విద్యుత్.స్తంభాలకుబలుపులు వెలిగించడం జరిగింది

**మోమిన్ పేట్ మే 21 ప్రజా జ్యోతి :** మోమిన్ పేట్ మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో వీధి దీపాలులేకఅల్లాడుతున్న ప్రజలకుఆనందదాయకంగా విద్యుత్ అధికారులు వీధి దీపాలను అమర్చారని అన్నారు బుధవారం ప్రజా జ్యోతి పేపర్‌లో వచ్చిన స్పందన అధికారులు స్పందించారని గ్రామస్తులు అన్నారు అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు అభివృద్ధి దిశగా దీపాలు వాడవాడల అమర్చారని గ్రామప్రజలు అభినందనీ యమని అన్నారు గ్రామపంచాయతీ అధికారులకు కృతజ్ఞతలుతెలిపారు

## స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో చట్టాలపై అవగాహన సదస్సు

**జహీరాబాద్, మే 21( ప్రజా జ్యోతి న్యూస్ ):** మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కవిత దేవి నిర్వహించి ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. న్యాయమూర్తి ఉపాధ్యాయులందరు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో హాజరు శాతం పెంచాలని, దానికి తగినంత కృషి చేయాలని అన్నారు. అలాగే ఉత్తీర్ణత శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం అన్ని ప్రభుత్వ పాఠశా లలు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా నిలుస్తున్నాయని అన్నారు. బాల కార్మికులపై ప్రత్యేక దృష్టి సారించాలని, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించినప్పుడే పాఠశాలలలో హాజరు శాతం పెరుగుతుందని అన్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు తీసుకెళ్లాలి

**హుస్నాబాద్, మే 21 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామాలలో ఇంటింటికి తీసుకెళ్లాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని బ్లాక్, మండల, పట్టణ, గ్రామ శాఖ అధ్యక్ష స్థానాలకు సంబంధించి పీసీసీ పరిశీలకుల ఆధ్వర్యంలో పీసీసీ రూపొందించిన ఫార్మాట్ లో దరఖాస్తుల స్వీకరణ లో భాగంగా బుధవారం అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అక్కన్న పేట మండలానికి మండల పరిషత్ కార్యాలయం తీసుకొచ్చామని, కస్తూర్బా పాఠశాల భూ పంచాయతీ పరిష్కారం అయిందన్నారు. హుస్నాబాద్ నుండి వయా అక్కన్నపేట జనగామ హైవే కు ఫోర్ వే రోడ్డు వేయాలని గడ్కరీ కి లేఖకు స్పందించారని తప్పకుండా నాలుగు లైన్ల రోడ్డు తీసుకొస్తా అన్నారు. హుస్నాబాద్ నుండి రాజీవ్ రహదారి వరకు విస్తరణ ఫేజ్ - 2 వచ్చిందని ఫేజ్ వన్ కూడా వస్తదని దీనివల్ల హుస్నాబాద్ అభివృద్ధి చెందుతుందని అన్నారు. శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ హుస్నాబాద్ తీసుకొచ్చాం అన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ కాలంలో 1240 ఇల్లు సాంక్షన్ ఇచ్చి 443 మాత్రమే లబ్ధిదారులకు ఇచ్చారని ఇందులో ముఖ్యమంత్రి దత్తత తీసుకున్న ముల్కనూరు గ్రామానికి సంబంధించినవే 240 ఇల్లు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి దశలోనే 3500 ఇల్లు ఇస్తున్నాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో ఎలా ప్రచారం చేసామో స్థానిక సంస్థల ఎన్నికల్లో బలంగా పని చేయాలని నేను మీ ముందు మంత్రిగా మాట్లాడడం లేదని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా మాట్లాడుతున్నా అన్నారు. గ్రామాల్లో ఐక్యంగా ఉండండి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళండి అన్నారు..ఉపాధి హామీ ద్వారా జరుగుతున్న పనులు రోడ్ల పనులు ప్రజలకు వివరించాలన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కు గ్యాస్, సన్న బియ్యం పంపిణీ, సన్న వడ్ల కు 500 బోనస్, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేస్తున్నామని వీటిని గ్రామ గ్రామాన ఇంటింటికి వివరించాలన్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలో 60 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసాం అని తెలిపారు. గ్రామాల్లో ఉన్న మీరు గట్టిగా పని చేస్తేనే పార్టీ బలంగా ఉంటుందన్నారు. మూడు నెలలకు ఓసారి పార్టీ సంస్థాగత మీటింగ్ పెట్టుకుందాం నెలకోసారి మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేసుకుందాం అని తెలిపారు. మండల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులను నియమించుకుందాం అనుబంధ సంఘాలు, మహిళా సంఘాల కార్యవర్గం ఏర్పాటు చేసుకుందాం అన్నారు. అక్కన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర స్థాయిలోనే మంచి పేరు ఉండేలా నిలబెట్టుకుందాం అని తెలిపారు. మన గ్రామం, మండలంలో ఏ సమస్య వచ్చినా నా దృష్టికీ తీసుకురావాలని తెలిపారు. సాంక్షన్ అయిన పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హుస్నాబాద్ టౌన్ అభివృద్ధి చేస్తున్నాం, ఎల్లమ్మ చెరువు అభివృద్ధి చేస్తున్నాం, అక్కన్న పేట మండలంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నాం అన్నారు. మీకు ఏ సమస్య ఉన్న ఒక ఎస్ఎంఎస్ చేయండి అని తెలిపారు. హైదరాబాద్ వచ్చినా హుస్నాబాద్ వాళ్ళకే ప్రాధాన్యత ఇస్తున్నాం అన్నారు. ఎక్కడికి వెళ్ళినా హుస్నాబాద్ గౌరవాన్ని పెంపొందించితా అన్నారు. విద్యా, వైద్యం, రోడ్లు, ఉపాధి అవకాశాలుకు ప్రాధాన్యత ఇస్తున్నాం అని వెల్లడించారు. పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ పునర్వ్యవస్థీకరించండి అని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో మెజార్టీ రావాలి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి సింగల్ విండో అన్ని కాంగ్రెస్ పార్టీ గెలవాలన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలకు అండగా నిలబడాలన్నారు. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల కంటే ఎక్కువగా హుస్నాబాద్ నియోజకవర్గానికి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. ఎన్నికల తర్వాత వేరే పార్టీ వాళ్లను జాయిన్ చేసుకోలేదని

మీరు బలపడాలని కోరుకుంటా ఎవరైనా పార్టీలోకి వస్తా అని చెప్పినా అందరూ కలిసి ఈయన వస్తే పార్టీకి లాభం అంటేనే చేర్పించుకుంట అని స్పష్టం చేశారు. నేను గెలవడానికి మీరే కారణం అన్నారు. ఇందిరమ్మ ఇల్లు పేదలల్లో పేదలకు అందుతాయని నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు ఇప్పటికే కేటాయించాం అన్నారు. కొత్త రేషన్ కార్డులు వస్తున్నాయని ఒక సిద్దిపేట జిల్లాలోని 45 వేల మంది యూనిట్లు కొత్త రేషన్ పెరిగాయని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు వస్తున్నాయన్నారు. సన్న బియ్యం పంపిణీపై అపూర్వ స్పందన వస్తుందన్నారు. మహబూబ్నగర్ జిల్లాలో 12,600 కోట్లతో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని ప్రారంభించమన్నారు.

# హత్య కేసులో నిందితులకు జీవిత ఖైదు

**- జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి,ఐపీఎస్.**

**ధారూర్ మే 21(ప్రజా జ్యోతి)** ధారూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రైమ్ నెంబర్ 64/2015,%ఖ/రావషి 302 =/ఒ 34 గ్రాజ% సెక్షన్ లో ఇద్దరు నిందితులకు బుధవారం నాడు వికారాబాద్ జిల్లా ప్రిన్సిపాల్ %డ% సెషన్స్ జడ్జ్ సున్నం శ్రీనివాస్ రెడ్డి,జీవిత ఖైదు మరియు 1000 రూపాయల జరిమానా విధించినారు అని వికారాబాద్ జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపినారు.కేసుకు సంబంధించిన వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.తేది 02.09.2015 రోజున హరిజన్ ప్రమీలమ్మ మరియు తన కొడుకు హరిజన్ రవి లు ఆవుసుల పల్లి గ్రామం,ధారూర్ మండలం తమ ఇంట్లో ఉండగా అదే రోజు మధ్యాహ్నం 2.00 గంటలకు అదే గ్రామానికి చెందిన %ూా%1)సోమారం సమ్మయ్య,%ూా%2)అంతరవు శ్రీనివాస్ లు తన కొడుకుని త్రాగడానికి అని బయటకు తీసుకొని వెళ్లి చంపినారు.అని ఫిర్యాదు చేయగా,అప్పటి ధరూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ యం.ప్రేమ్ కుమార్ కేసు నమోదు చేయడం జరిగింది. అనంతరం అప్పటి ధారూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏవి రంగా కేసును ధర్యాప్తు చేసి కేసు వివరాలను గౌరవ జడ్జ్ గారి ముందు పెట్టగా బుధవారం నాడు గౌరవ జడ్జ్ నిందితులకు జీవిత ఖైదు మరియు 1000 రూపాయల జరిమానా విధించడం జరిగింది అని ఎస్పీ తెలిపినారు.ఇట్టి కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా పని చేసిన పిపి సుధాకర్ రెడ్డి,అప్పటి ఎస్ఐ యం.ప్రేమ్ కుమార్,సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏవి రంగా,ప్రస్తుత ధారూర్ ఎస్ఐ బి.అనిత,ప్రస్తుత



ధారూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇట్టి కేసు బ్రీఫింగ్ అధికారి రఘు రాములు,ధారూర్ కోర్ట్ అధికారి జె.శంకర్,లైయసన్ అధికారి బి.వీరన్నా లను జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్ అభినందించడం జరిగింది.



# దేశానికి గాంధీ కుటుంబమే మాత్రమే రక్ష

**౦ కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ**

**కూకట్ పల్లి, మే 21 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి సందర్భంగా కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు పర్యవేక్షణలో రాజీవ్ సర్కిల్ (నెక్సస్ మాల్) వద్ద విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి పాల్గొని ఘనంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాదు ప్రతాపరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, కరుణాకర్ నాయుడు, మేకల మైకల్, ఓబీసీ సెల్ తూము సంతోష్, ఏఎంసీ మెంబర్ ఫణీంద్ర కుమార్, వి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, డివిజన్ మహిళా అధ్యక్షురాలు పొన్నం రంజిత, బాలాజీ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ మారుతి, కంటెస్టెడ్ కార్పొరేటర్ రఘు, గండం రాజు, అరవింద్ రెడ్డి, రాజేష్ గౌడ్, అప్పారావు, డివిజన్ ప్రెసిడెంట్ సతీష్ గౌడ్, కృష్ణ రాజ్ పుత్, నరసింహ, రాజు ముదిరాజ్, గిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, బచ్చు మల్లీ, ఏఎంసీ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, బండి సుధ, విజయలక్ష్మి, సరోజ, నియోజకవర్గ నాయకులు, నాయకురాలు భారీ సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

**రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, మే 21 (ప్రజా జ్యోతి) :** మాజీ ప్రధాని స్వర్గీయ కీ.శే రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయంలో చిత్రపటానికి కార్పొరేటర్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, సయ్యద్, పోశెట్టిగౌడ్, బాలస్వామి, ఖలీమ్, రాజ్యలక్ష్మి, రమాదేవి, సౌందర్య, అరుణ, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.



# కుంట్లూరులో ఘోర రోడ్డు ప్రమాదం

**ముగ్గురు యువకులు దుర్మరణం**

**ప్రాణాలు కోల్పోయి తల్లిదండ్రులకు పుత్రశోకం మిగిల్చిన యువకులు**

**మృత్యువుతో పోరాడుతున్న మరో యువకుడు**

**కుంట్లూరులో అలుముకున్న విషాద ఛాయలు**



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 21 (ప్రజా జ్యోతి) :** రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూరు గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఘటన స్థలంలోనే ముగ్గురు యువకులు ప్రాణాలు కోల్పోగా మరో యువకుడు తీవ్ర గాయాల పాలై యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అల్లారుముద్దుగా పెంచుకున్న తమ కన్న కొడుకులు వృద్ధాప్యంలో తమకు అండగా ఉండే తమ ఆలనా పాలన చూస్తూ తమను పున్నామ నరకం నుండి తప్పిస్తారని భావించిన ఆ తల్లిదండ్రులకు ఆ కొడుకులు పుత్ర శోకాన్ని మిగిల్చారు. నింగికే నిచ్చెన వేసే వయస్సు వారిది, బుధవారం ఉదయం ఐదున్నర గంటల సమయంలో కుంట్లూరు గ్రామానికి చెందిన విద్యార్థి పిన్నింటి చంద్రసేనారెడ్డి (24), మరో విద్యార్థి చుంచు త్రినాద్ రెడ్డి (24) చుంచు వర్షిత్ రెడ్డి (23), అలిమేటి పవన్ కళ్యాణ్ రెడ్డి (24) స్నేహితులందరూ కలిసి పసుమాముల గ్రామం నుండి కుంట్లూరు వైపు తమ స్కోడా కారులో (%వీఎ02ఱ+%0771) వస్తున్నారు. కుంట్లూరు గ్రామంలోని నారాయణ కళాశాల (బాసర క్యాంపస్) సమీపంలో ఏఈజిఐఎస్ ఎల్పిజి బంక్ వద్దకు రాగానే అ దే సమయంలో కుంట్లూరు నుండి పసుమాముల వైపు వెళుతున్న డీసీఎం వాహనం (%ూ07ఖఖ%2664) ఎదురుగా వచ్చి రెండు బలంగా ఢీకొన్నాయి,దీంతో కారు డ్రైవింగ్ చేస్తున్న పిన్నింటి చంద్రసేనారెడ్డి తోపాటు చుంచు శ్రీనాథ్ రెడ్డి, చుంచు వర్షిత్ రెడ్డి ఘటనా స్థలంలోనే ప్రాణాలు వదిలారు. తీవ్ర గాయాల పాలైన మరో యువకుడు పవన్ కళ్యాణ్ రెడ్డి తలకు,కడుపులో తీవ్ర గాయాలు కావడంతో హయత్ నగర్ లోని సన్ రైజ్ హాస్పిటల్ కు తరలించారు.అనంతరం మెరుగైన చికిత్స కోసం యశోద ఆసుపత్రికి తరలించడం జరిగింది. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. కాగా ప్రమాదం జరిగినచోట రోడ్డు మలుపు తిరిగి ఉండడంతో ఎదురుగా వస్తున్న డీసీఎం వాహనం గమనించకపోవడంతో తమ కారు వేగాన్ని అదుపు చేయలేక డీసీఎం వాహనానికి ఢీకొట్టినట్లుగా సీసీ కెమెరా లో రికార్డు అయినా దృశ్యాలు స్పష్టం చేస్తున్నాయి. ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కుంట్లూరు గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.కాగా డీసీఎం వాహనం డ్రైవర్ పెద్ద అంబర్ పేట్ కు చెందిన ఖానాపురం ఆంజనేయులుగా తెలుస్తుంది. తమ పిల్లల మరణానికి సదరు డీసీఎం డ్రైవర్ అతివేగమే కారణమని అతనిపై తగు చర్యలు తీసుకోవాలని కందాల రవీందర్ రెడ్డి అనే వ్యక్తి హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లుగా సమాచారం.ఈ సందర్భంగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు.

# పోచారం రాజీవ్ స్వగృహ సమస్యలు పరిష్కరించాలి




**హైదరాబాద్, మే 21 (ప్రజా జ్యోతి) :** పోచారం సద్భావన టౌన్షిప్ లోని రాజీవ్ స్వగృహలో ఒక సంవత్సరం పాటు కామన్ సర్వీసెస్ను పునః ప్రారంభించాలని కొనుగోలుదారులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వాగ్దానం చేసిన దాని ప్రకారంగా పెండింగ్ పనులన్నీ పూర్తి చేసి తమకు అప్పగించాలని కోరారు. ఈ మేరకు హిమాయత్ నగర్ లోని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బాధితులు గడ్డం బాలకృష్ణ, రామకృష్ణ, గోపాల్, సాయికిరణ్, మహేష్, శ్రీని బాలాజీ, ఆంజనేయులు, లజరస్ జూపాక, గణపతి, వెంకట నారాయణ తదితరులు మాట్లాడారు. పేద, మధ్యతరగతి నుంచి వచ్చిన తాము బ్యాంక్ లోన్లు తీసుకొని 2500 ఎస్ఎఫ్ టీ ప్లాటును రూ.20 లక్షలు వెచ్చించి కొనుగోలు చేశామని తెలిపారు. అన్ని వసతులు పూర్తి చేసి చేతికి తాళాలు ఇస్తామని వారు చెప్పి ఇప్పుడు ముఖం చాటేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈఎంఐ కూడా తట్టుకోలేని పరిస్థితిలో ఉన్న తమకు మెయింటెనెన్స్ చార్జీలు చెల్లించడం వీలుకాదని తేల్చి చెప్పారు. అపార్ట్మెంట్ కు అన్ని సౌకర్యాలు కల్పించి అప్పగిస్తామని వారు మోసపూరితంగా కట్టబెట్టారని ఆరోపించారు. తక్కువకు వస్తుందని ఆశపడి కొనుక్కున్నామన్నారు. జీఎం దగ్గరికి వస్తే ఏండి పేరును, ఎండి దగ్గరికి వస్తే జిఎం పేరును చెబుతూ తప్పించుకుంటున్నారని వాపోయారు. గవర్నమెంట్ ఖజానా ఖాళీ ఉంది మీ చావు మీరు చావండని ఎండి అంటున్నారని ఆరోపించారు. ఎంతోమంది వృద్ధులు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, వారు తొమ్మిదవ అంతస్తులో నుంచి కింది దిగాలన్నా పైకి ఎక్కాలన్నా లిఫ్టులు పనిచేయక తీవ్ర ఇబ్బందుల పాలు అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పనులు మానుకుని ప్రతీ నెల వచ్చి వినతి పత్రం అందిస్తున్నామని వారు చెప్పారు. గత సంవత్సరం మల్లారెడ్డి కూడా తమ కాలనీని సందర్శించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా సమస్య పరిష్కారం కాకపోగా పెరిగిందని అన్నారు. తక్షణమే అసోసియేషన్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. అమ్ముడుపోని ఫ్లాట్లు(డీ1 నుండి డీ 8), బ్లాక్లు(సీ1 నుండి సీ 9) బ్లాక్లకు 1.01 పైసలు టీజీ ఆర్ సీఎల్ నుండి నిర్వహిణ చార్జీలు ఇవ్వాలన్నారు. అలాగే లిఫ్ట్(ఏఎంసీ), ఎస్ టీపీ, హౌస్ కీపింగ్, నీటి బిల్లు నిర్వహణ, వాటర్ టెర్రస్ ప్రూఫింగ్ తో పాటు అన్ని టవర్లకు పెయింట్ వేయాలన్నారు. అదేవిధంగా సొసైటీ ఏర్పడిన తర్వాత అపెక్స్ ఖాతాలో డెవలప్మెంట్ ఫండ్, కార్పస్ ఫండ్ డిపాజిట్ కోసం టీజీ ఆర్ సీఎల్ నుండి హామీ ఇవ్వాలన్నారు.



## డిజిపి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న బాలానగర్ సీఐ

**బాలానగర్, మే 21 (ప్రజా జ్యోతి) :** తెలంగాణలో ఉత్తమ ఎస్ హెచ్ ఓ గా ఎంపికైన బాలానగర్ సీఐ నరసింహారాజు బుధవారం డిజిపి జితేందర్ చేతుల మీదుగా ప్రశంస పత్రంతో పాటు నగదు బహుమతి అందుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీసుల పనితీరుపై ప్రజల నుంచి సేకరించిన అభిప్రాయాలు భాగంగా బాలానగర్ నుంచి నరసింహ రాజు తొమ్మిదవ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా బాలానగర్ సీఐకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా విమలదేవి జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి, మే 21 (ప్రజా జ్యోతి) :** హైదర్ నగర్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు విమల దేవి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం ఆమె పుట్టినరోజు సందర్భంగా శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ, స్థానిక డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ లు తమ కార్యాలయాలలో శాలువా కప్పి సన్మానించి మాట్లాడుతూ కష్టపడి పని చేసే స్వభావం గల నాయకురాలు విమల అని, ప్రజా సేవకురాలు అని కొనియాడి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళా నాయకులు, సన్నిహితులు,బంధువులు కేక్ కట్ చేపించి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వెలగాలని ఆశీర్వదించారు. కార్యక్రమం లో కార్యకర్తలు, మహిళలు స్థానికులు పాల్గొన్నారు.

## రేపటిలోగా సీఎం పర్యటన ఏర్పాట్లు పూర్తి చేయాలి

**సంగారెడ్డి , మే 21 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి**

ఈనెల 23 న సీఎం పర్యటన ఏర్పాట్లను రేపటిలోగా పూర్తి చేయాలని టెలికాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. ఈ రోజు ( బుధవారం) ఉదయం టెలి కాన్ఫరెన్స్ లో అధికారులతో మాట్లాడుతూ... హెలిప్యాడ్ పనులు, ప్రజా వేదిక సభ ఏర్పాటు ఎంతవరకు వచ్చాయో అని అడిగి తెలుసుకున్నారు. హెలిపాడ్ నుండి సభాస్థలి వేదిక వరకు రోడ్డు పనులు పూర్తి చేయాలన్నారు. వాహనాల పార్కింగ్ పనులు, రూట్ల వారీగా ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రణాళిక వివరాలు, గ్రీనరీ, స్టేజి ఏర్పాట్లు, స్టేజి అలంకరణ, పరిశుభ్రత, మిషన్ భగీరథ త్రాగునీరు, టాయిలెట్స్, సభకు హాజరయ్యే ప్రజలకు సదుపాయాలు అన్ని రేపటిలోగా పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపుఅధికారులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాల కి యువతకు ఓటు హక్కు.

**నారాయణఖేడ్ శాసనసభ్యులు. డాక్టర్. పి. సంజీవరెడ్డి**

**కల్హే ర్. 21.మే.ట ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఐటీ విప్లవాన్ని తీసుకొవచ్చి సాంకేతిక అభివృద్ధి చేసిన ఘనత మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్ గాంధీకే దక్కుతుందని . ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. స్వర్గీయ భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నారాయణఖేడ్లో నివాళులర్పించారు. జవహర్ రోజ్ గార్ యోజన ద్వారా సర్పంచులకు కేంద్రం నుంచి నిధులు అందించారని తెలిపారు. 18ఏళ్లకు యువతకు ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీది అన్నారు. కావున యువత మాజీ భారత ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ యొక్క అడుగుజాడలలో ఆయన చూపిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అద్భుత సృష్టించిన రాజీవ్ గాంధీ యొక్క చూపిన మార్గంలో యువత నడవగలరని తెలిపారు



నియోజకవర్గం లోని అన్ని మండల కేంద్రాలలో కల్హే ర్. సిర్గాపూర్ నిజాంపేట్ కంగ్టి. మనూర్ శంకరంపేట్. మండల కేంద్రాలలో రాజీవ్ గాంధీ యొక్క వర్ధంతిని ఆ మండల కేంద్రలో కాంగ్రెస్ నాయకులు నిర్వహించడం జరిగింది

# కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తారా?

**- చేవెళ్ల మండల సిపిఐ పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి**

**చేవెళ్ల మే 21(ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు కావస్తున్న ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అసలు అమలు చేస్తారా అని సిపిఐ చేవెళ్ల మండల కార్యదర్శి సత్తిరెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దేవుని ఎర్రవల్లి వార్డులో గ్రామ శాఖ మహాసభను గ్రామ శాఖ కార్యదర్శి ఎం వినోద అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజూల పాల్గొని వారు మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం ఇస్తానన్న ఆరు గ్యారంటీలలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు 2500 ఎప్పుడు ఇస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అసలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తారా అని ఎద్దేవా చేశారు. రైతులకు ఇచ్చే పెట్టుబడి సహాయం రైతు భరోసా చాలామంది రైతులకు రాలేదని ప్రభుత్వం వెంటనే దీనిపై దృష్టి పెట్టి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ బీజాపూర్ హైవే విస్తరణ రోడ్డు పనులు చేపట్టాలని ఈ హైవేపై అనేక ప్రమాదాలు జరిగి సామాన్య ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని




రోడ్డు విస్తరణ పనుల గురించి నిమ్మకు నీరెత్తినట్లు ప్రజాప్రతినిధులు ఉన్నారని మండిపడ్డారు. రోడ్డు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**దేవుని ఎర్రవల్లి గ్రామ శాఖ కమిటీ ఎన్నిక**

దేవుని ఎర్రవల్లి గ్రామ కార్యదర్శిగా ఎం వినోద సహాయ కార్యదర్శి గారు కమ్మ కమిటీ సభ్యులుగా ఏంటమ్మా కృష్ణవేణి రాములమ్మ నరేష్ మహేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పేద ప్రజల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి అండ

**- చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్**

**- సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన భీమ్ భరత్**

**చేవెళ్ల మే 21(ప్రజా జ్యోతి):** పేద ప్రజల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి అండగా ఉంటూ వారికి ఆర్థిక భరోసా కల్పిస్తుందని చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పామెన భీమ్ భరత్ అన్నారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల శంకర్పల్లి నవాబ్పేట్ మొయినాబాద్ షాబాద్ మండలాల చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను ఆయన నివాసంలో అందజేశారు. సీఎం సహాయనిధి చెక్కులు 20 లక్షల 59,000 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ...సీఎం సహాయ నిధి పేదలకు వరంగా మారిందన్నారు. ఆపత్కాలంలో ఆదుకుంటూ రోగుల్లో భరోసా నింపుతున్నది. రోడ్డు ప్రమాదాలు, వివిధ వ్యాధులతో బాధపడుతున్నవారికీ రాష్ట్ర సర్కార్ కొండంత ధైర్యాన్ని స్తున్నదన్నారు. వేలమంది పేద మధ్యతరగతి ప్రజలకు ఏటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతని అందించడం జరుగు తుందని తెలిపారు. నియోజకవర్గంలో అనేకమంది లబ్ధిదారులకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి చెక్కులు అందించినట్లు తెలిపారు. పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్, మొయినాబాద్ మండల అధ్యక్షుడు మానయ్య, నవాబ్పేట్ మండల అధ్యక్షులు వెంకటయ్య, షాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య, చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి అండ

**- చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్**

**- సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన భీమ్ భరత్**



**చేవెళ్ల మె 21(ప్రజా జ్యోతి):** పేద ప్రజల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి అండగా ఉంటూ వారికి ఆర్థిక భరోసా కల్పిస్తుందని చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పామెన భీమ్ భరత్ అన్నారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల శంకర్పల్లి నవాబ్పేట్ మొయినాబాద్ షాబాద్ మండలాల చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను ఆయన నివాసంలో అందజేశారు. సీఎం సహాయనిది చెక్కులు 20 లక్షల 59,000 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ...సీఎం సహాయ నిధి పేదలకు వరంగా మారిందన్నారు. ఆపత్కాలంలో ఆదుకుంటూ రోగుల్లో భరోసా నింపుతున్నది. రోడ్డు ప్రమాదాలు, వివిధ వ్యాధులతో బాధపడుతున్నవారికీ రాష్ట్ర సర్కార్ కొండంత ధైర్యాన్నిస్తున్న ్దన్నారు. వేలమంది పేద మధ్యతరగతి ప్రజలకు ఏటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతని అందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో అనేకమంది లబ్ధిదారులకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిది చెక్కులు అందించినట్లు తెలిపారు. పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్, మొయినాబాద్ మండల అధ్యక్షుడు మానయ్య, నవాబ్పేట్ మండల అధ్యక్షులు వెంకటయ్య, షాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య, చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి పై జరిగిన దాడిని కార్మిక

**ఈడబ్ల్యూఎస్ బి సి, ఎస్ టి, ఎస్సీ ప్రజా సంఘాల ఎస్సీ మైనార్టీ సంఘాలు తీవ్రంగా ఖండించినాయి .**



**కుత్బుల్లాపూర్ మే 21(ప్రజా జ్యోతి):** బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో 19వ తారీఖు సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ఐ న్ టి యూ సి(ర్) ఆధ్వర్యంలో జరిగిన పత్రికా సమావేశంలో ఆడి చంద్రశేఖర్ అనే తాగుబోతు గుండ ఐ ఎన్ టి సి నాయకుడిగా చెప్పుకుంటూ 20 మంది ఐ న్ టి యూ సి నాయకులనే గుండాలు వచ్చి దౌర్జన్యంగా కేకలు వేస్తూ ఐ న్ టి యూ సి ఆల్ ఇండియా అధ్యక్షులు మరియు ఆయన కార్యవర్గ సభ్యులపై దాడి చేశారు గత 15 సంవత్సరాలుగా కార్మిక వర్గంలో ముఖ్యంగా అసంఘటిత రంగంలో పనిచేస్తూ రోజురోజుకు ఆదరణ పెరగడం చూసి ఈర్షతో కుట్రతో దాడి చేసిన విధానాన్ని కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు బీసీ ఎస్సీ ఎస్టీ మిగతా వివిధ కార్మిక సంఘాల వారు పాల్గొని తీవ్రంగా ఖండించారు ఇటువంటి అప్రజా శ్రామిక దాడిని అందరు కూడా ఖండించాలని ప్రకటించారు వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజాస్వామ్యాన్ని బతికించవలసిందిగా విజ్ఞప్తి చేశారు శ్రీ జై బి రాజు సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాష్ట్రీయ దళిత సేన చైర్మన్ మాట్లాడుతూ ఈ దాడిని తీవ్రంగా ఖండించారు వెంటనే తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా రాష్ట్ర డిజిపి విజ్ఞప్తి చేసినారు సత్యం బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కూడా ఒక బీసీ నాయకుడు జాతీయస్థాయిలో నాయకుడిగా ఎదగటానికి సహించలేని అగ్రవర్ణాల తొత్తులైన రౌడీ మూకలు ఇటువంటి చర్యలకు పాల్గొన్నారు తొందరలోనే న్యాయం చేయవలసిందిగా కోరారు స్ టి ర్ టి సి సామాజిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పోకల కిరణ్ తీవ్రంగా ఖండిస్తూ ఇది మొత్తం అన్ని ధారణ వర్గాల మీద జరిగిన దాడినిగా వర్ణించారు తెలంగాణ అడ్వకేట్ జేఏసీ అధ్యక్షులు శ్రీ నాగుల శ్రీనివాస్ యాదవ్ ఈ యొక్క దాడిని తీవ్రంగా ఖండించారు దళిత సేన జాతీయ అధ్యక్షులు జేమ్స్ నేషనల్ దళిత సంఘం అధ్యక్షులు భూదాల అమర్ బాబు కూడా ఇది హీనమైన చర్య అని దీన్ని తొందర్లోనే తగిన మూల్యం చెల్లించుకోవలసిందని హెచ్చరించారు కార్మిక సంఘాల చైర్మన్ గొల్లపల్లి దయానంద రావు మాట్లాడుతూ ఈ దాడిని ఒక పిరికిపంద దాడిగా వర్ణిస్తూ ఇటువంటి ప్రజాస్వామ్యంలో ఉండకూడదని ప్రకటిస్తూ దాన్ని ఖండించారు ఐఎన్టిసి జాతి ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగరాజు కృష్ణ గౌడ్ హెచ్ఎంటి నాయకుడు ఐఎన్టీ సైనికులను జనార్దన్ ఓబీసీ జాతీయ ఉపాధ్యక్షులు మహిళా సంక్షేమ సంఘం నాయకురాలు బండారు శైలజ పి అరుణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి మరియు ఐ ఎన్ టి సి జాతీయ ఉపాధ్యక్షులు సత్యదేవ్ తదితరులు ఇందులో పాల్గొని ఈ యొక్క దాడిని తీవ్రంగా ఖండిస్తూ దోషులను చట్టపరమైన శిక్షను విధించవలసిందిగా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది సమావేశం ఐ ఎన్ టి సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు ఐలయ్య గౌడ్ అధ్యక్షతన 21-05-25 బుధవారం రోజున జరిగినది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ కేంద్ర రాష్ట్ర కమిటీలకు దృష్టికి తీసుకెళ్తామని అన్నారు

# ఇందిరమ్మ ఇళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం..!

**మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వన్నాడ శివశంకర్ గౌడ్**



**నందిగామ, మే 21 (ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ ఇళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం శ్రీకారం చుట్టిందని కొత్తూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వన్నాడ శివశంకర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ముగ్గు వేసి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నియోజకవర్గం లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలనలో ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఒక గృహం ఉండాలని ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా మంజూరు చేయబడ్డాయి అన్నారు. విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు ప్రతి ఒక్కరికి మంజూరవుతాయని అన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు పెట్టుకున్న వారికి తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని అన్నారు.

# పని కోసమని వెళ్ళి వ్యక్తి అదృశ్యం

యాచారం, మే 21 (ప్రజాజ్యోతి): రోజు మాదిరిగానే ఆ రోజు కూడా ఉపాధి కోసమని వెళ్ళిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బుధవారం హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ ఠాణా ఎస్సై తేజం రెడ్డి తెలిపిన వివరాల మేరకు కురుమిద్ద గ్రామానికి చెందిన మల్కాపురం నరసింహ (50) రోజువారి కూలీ పనులతో జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే ఈ క్రమంలో నరసింహ ఈ నెల 5న పని కోసం అని వెళ్లి తిరిగి రాలేదని ఆ రోజు నుంచి నరసింహ కనబడకపోవడంతో కుటుంబీకులు సమీప ఇళ్లల్లోనూ, బంధువుల ఇళ్లల్లోనూ, పరిసర చుట్టుపక్కల గ్రామాల్లో ఎంత వెతికినా ఆయన ఆచూకీ లభించలేదని పేర్కొన్నారు. దీంతో అదృశ్యమైన నరసింహ విషయమై కుటుంబీకులు ఫిర్యాదు చేశారని ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన పామేన భీమ్ భరత్



**మొయినాబాద్: మే 27 (ప్రజా జ్యోతి )** పేదల పెన్నిధి దివంగత మాజీ ప్రధాని వర్ధంతి వేడుకలు మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్ నగర్ చౌరస్తాలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పలువురు నేతలు పూల మాలలు వేసి నివాళి అర్పించారు...ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ... దేశానికి దిక్సూచి, ఐటీ రంగ అభివృద్ధి ప్రధాత, దేశాభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి ఉగ్రమూక దాడికి బలైన రాజీవ్ జీ.నీ ఆశయం, స్ఫూర్తి మాకు, భవిష్యత్ తరాలకు ఎప్పుడూ స్ఫూర్తి దాయకమే అని చెప్పారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ మొయినాబాద్ మండలం అధ్యక్షులు మాణయ్య గారు , నవాబ్ పెట్ మండల అధ్యక్షులు వెంకటయ్య గారు, షా బాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య ,చేవెళ్ళ నియోజక వర్గం అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , మున్సిపల్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా ప్రెసిడెంట్స్, ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీ అధ్యక్షులు , మహిళా కాంగ్రెస్ నాయకులురాలు , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ఎన్ ,ఎస్, యు, ఐ మరియు ఇతర అనుబంధ అధ్యక్షులు, మైనారిటీ విభాగాల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు డైరెక్టర్లు, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటీసీలు జడ్పిటిసిలు మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

**నాగర్ కర్నూల్, మే 21 ప్రజా జ్యోతి :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశానుసారం నాట్కో ఫార్మా కంపెనీ వారి ఆధ్వర్యంలో బుధవారం క్షయ వ్యాధిగ్రస్తులకు బలవర్ధకమైన న్యూట్రిషన్ కిట్ల పంపిణీ చేసినట్లు బిజినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం.శివకుమార్ తెలిపారు.వ్యాధి తగ్గడానికి ప్రభుత్వం ఉచితంగా అందజేసిన మందులతో పాటు బల వర్ధకమైన పౌష్టిక, సమతుల్య ఆహారం అధిక మొత్తంలో తీసుకోవాలని పోషక విలువలు బలవర్ధకమైన ఆహారం అవసరమని అన్నారు.ఒక వైపు మందులు,ఒకవైపు ఆహారం తీసుకున్నప్పుడే వ్యాధి తీవ్రత తగ్గి సమర్థవంతంగా ఆరోగ్యంగా ఉండుటకు శరీరం సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాట్కో ఫార్మా కంపెనీ డిప్యూటీ మేనేజర్ సూర్యనారాయణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మారిన విద్యుత్ అధికారుల సెల్ నంబర్లు...

**సికింద్రాబాద్. కంటోన్మెంట్. మే..(ప్రజా జ్యోతి):** టి జి ఎస్ పి డి సి ఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ప్రస్తుతం వినియోగంలో ఉన్న విద్యుత్ అధికారులు,ఫ్యూజ్ ఆఫ్ కాల్ మొబైల్ ఫోన్ నంబర్లను మార్చినట్లు బోయిన్పల్లి డివిజనల్ ఇంజనీర్ గోపాలరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.వినియోగదారుల సేవా నిమిత్తం మారిన కొత్త ఫోన్ నెంబర్లను వినియోగంలోకి తీసుకువచ్చామని,వినియోగదారులు విద్యుత్ సేవలకై కొత్త 8 సీరీస్ తో ఉన్న నంబర్ లలో సంప్రదించాలని డిఈ కోరారు. బోయిన్పల్లి డివిజనల్ ఇంజనీర్ (9440812830)8712470325,అ సిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (9440812849) 8712470346, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ బాలనగర్(9440812846) 8712470347, బోయినపల్లి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (9440812844)8712470348, బోయిన్పల్లి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఆర్ఆర్ నగర్(8332946982) 8712470349, బోయిన్పల్లి డివిజన్ అసిస్టెంట్ అకౌంట్స్ అధికారి(9440814048) 8712470332,అసిస్టెంట్ ఇంజనీర్ ప్రధాన సిబిడి బోయిన్పల్లి (9440812910) 8712470380, బోయిన్పల్లి డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఐడిపిఎల్(9440812902) 8712470382,బోయిన్పల్లి డివిజన్ బాలానగర్ అసిస్టెంట్ ఇంజనీర్(9440812901) 8712470383, బోయిన్పల్లి డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్ఆర్ నగర్(9440812903) 8712470384,బోయిన్పల్లి డివిజన్ న్యూ బోయిన్ పల్లి అసిస్టెంట్ ఇంజనీర్ (9440812907) 8712470385,బోయిన్పల్లి డివిజన్,పాత బోయిన్ పల్లి అసిస్టెంట్ ఇంజనీర్(9440812908) 8712470386, బోయిన్పల్లి డివిజన్ ఫిరోజ్ గూడ అసిస్టెంట్ ఇంజనీర్(9440812909) 8712470387,బోయిన్పల్లి డివిజన్ బాలానగర్ ఎఫ్ ఓ సి ఆపరేటర్ (9490619742) 8712470552, బోయిన్పల్లి డివిజన్ ఐడిపిఎల్ ఎఫ్ ఓ సి ఆపరేటర్ (9490619744) 8712470554,బోయిన్పల్లి డివిజన్ ఆర్ఆర్ నగర్ ఎఫ్ఓసి ఆపరేటర్(9490619746) 8712470557, బోయిన్పల్లి డివిజన్ పాత,కొత్త బోయిన్ పల్లి ఎఫ్ఓసి ఆపరేటర్(9490619738) 8712470559, బోయిన్పల్లి డివిజన్ ఫిరోజ్గూడ ఎఫ్ఓసి ఆపరేటర్ (9490619740) 8712470561

## బోయినపల్లి లో రాజీవగాంధీ వర్ధంతి వేడుకలు ..

**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ .మే . 21.(ప్రజా జ్యోతి):** మాజీ ప్రధాని రాజీవగాంధీ వర్ధంతి వేడుకలు బుధవారం బోయినపల్లి లోని కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్ వద్ద కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అధ్వర్యం లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నిర్వహిచారు ఈ సందర్భంగా ప్లే గ్రౌండ్ వద్ద వున్నా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తనతల్లి ఇందిరాగాంధీ హత్యా అనంతరం చిన్న వయస్సులోనే దేశ ప్రధానిగా పదవీ బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ ఎన్నో సంస?రణలు ప్రవేశపెట్టారని అన్నారు. యువత కోసం ఐటీ రంగాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులూ బల్వంత్ రెడ్డి, బంగారు సదానంద్. . మారూతి గౌడ్. సాయిబాబా యాదవ్. ముకేశ్ యాదవ్. వరప్రసాద్. శశి. టెంట్ రాజు తదితరులు పాల్గొన్నారు



## ఫర్టిలైజర్ షాపుల డీలర్లు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**రాయికోడ్ మే 21 (ప్రజా జ్యోతి)** రాయికోడ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం ఫర్టిలైజర్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. అదేవిధంగా కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో డీలర్లకు ఈ పాస్ మిషన్లు అందజేశారు. రాయికోడ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ మాట్లాడుతూ.. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విక్రయాలలో డివిజన్ డీలర్లంతా వ్యవసాయ శాఖ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని దిశా నిర్దేశం చేశారు.పత్తి విత్తనాలు మరియు ఎరువులు కొరత లేకుండా చూసుకోవాలని, సర్టిఫైడ్ డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. విత్తనాలు, ఎరువులు,పురుగు మందులు ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు అమ్మ రాదని, రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు. అమ్మిన ఎరువులను ఈ పాస్ మిషన్ లో



వ్యత్యాసం లేకుండా చూసుకోవాలన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏవో లు సారిక, డివిజన్ డీలర్లు, కోరమండల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకోవాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య**

**సుందరయ్య ఆశయ సాధనే ఉపాధి హామీ చట్టం**

**యాచారం, మే 21 (ప్రజాజ్యోతి):** బడుగు బలహీన వర్గాల ఉపాధి హామీ కోసమై శాశ్వత ప్రాతిపదికన గ్యారెంటీ చట్టం కావాలని మహానేత సుందరయ్య ఆశయాలకు అనుగుణంగా దశాబ్ద కాలం వామ పక్షాల పోరాట ఫలితమే ఉపాధి హామీ చట్టమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య అన్నారు. బుధవారం మల్కీజుగుడలో ఉపాధి హామీ కూలీలను ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మహానేత సుందరయ్య ఆశయాల సాధనకు అనుగుణంగా 2005లో వామపక్షాలు సాధించిందే ఉపాధి హామీ చట్టం అన్నారు. గ్రామాల్లో రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలకు ఊతంగా నిలుస్తున్న ఉపాధి



హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తు చట్టాన్ని తొలగించేలా యత్నిస్తుందని అన్నారు. కూలీలను పొమ్మనలేక పొగబెట్టేలా వ్యవహరిస్తుందని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకునేలా ఈ నెల 30న కలెక్టరేట్ ముందు జరిగే మహాధర్నాలో కూలీలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

## పారదర్శకంగా రాజీవ్ వికాస స్కీమ్ లబ్ధిదారుల ఎంపిక



**నాగర్ కర్నూల్ మే 21 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** రాజు యువ వికాస పథకం లబ్ధిదారుల ఎంపిక, ఇలాంటి అవ్వక తోకలు జరగకుండా పారదర్శకంగా ఎంపిక జరుగుతుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. బుధ వారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం, బీసీ, ఎస్సీ, మైనారిటీ, ట్రైబల్,ఎస్సీ కార్పొరేషన్, అధికారులతో రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధి దారుల ఎంపిక ప్రక్రియ పై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం, నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధి అవకాశాలు కల్పనలను రూపొందిస్తుందని, రాజీవ్ యువ వికాసం పథకం కొరకు జిల్లా వ్యాప్తంగా 41వేల దరఖాస్తులుఅందాయని,దరఖాస్తు దారులతో సంబంధిత అధికారులు ఇంటర్వ్యూ ప్రక్రియను పూర్తి చేశారని,బ్యాంక్ అధికారులు అప్లికేషన్ లను నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. బ్యాంకు అధికారులు సూచించిన వాటిని జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదం ద్వారా అర్హుల జాబితా సిద్ధం చేయనున్నట్లు,జూన్ 2 వ తేదీన అర్హులైన వారికి యూనిట్లు మంజూరు చేయనున్నట్లు వివరించారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద నిరుద్యోగ యువతకు ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయలు చొప్పున జూన్ 2 న స్వయం ఉపాధి కై ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో , ఎస్సీ వెల్ఫేర్ అధికారి రామ్ లాల్, బీసీ వెల్ఫేర్ అధికారి ఖాజా నజీమ్ అలీ అఫ్సర్, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం









**గద్వాల మే 21(ప్రజాజ్యోతి ప్రతినిధి):** కర్ణాటక రాష్ట్రంలో ప్రమాదం జరిగింది.ఒకే కుటుంబంలోని నలుగురు గద్వాల్ వాసులు మృతి చెందారు.పూర్తి వివరాల్లోకి వెళ్తే కర్ణాటక రాష్ట్రం విజయపుర జిల్లా మనగులి సమీపంలో బుధవారం తెల్లవారుజామున సుమారు 5 గంటల ప్రాంతంలో కారు,ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది.ఈ ఘటనలో కారులో ఉన్న జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం మల్లెం దొడ్డి గ్రామానికి చెందిన టి.భాస్కర్,ఆయన భార్య పవిత్ర, అభిరామ్,జ్యోత్స్నతో పాటు,కారు డ్రైవర్ శివప్ప అక్కడికక్కడే మృతి చెందగా,భాస్కర్ పదేళ్ల కొడుకు ప్రవీణ్ తీవ్రగాయాలు కాగా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. భాస్కర్ పట్టణంలోని కెనరా బ్యాంకులో విధులు నిర్వహిస్తు వారి కుటుంబ సభ్యులతో గద్వాల్ బీసీ కాలనీలో నివసిస్తున్నారు.



## సంఘాలు బలంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయి

**జాయింట్ కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ**

**మహబూబ్ నగర్ మే 21 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** ఉద్యోగ సంఘాలు బలంగా కలిసికట్టుగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని గద్వాల అడిషనల్ జిల్లా కలెక్టర్ వి. లక్ష్మీనారాయణ అన్నారు. బుధ వారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ మహబూబ్ నగర్ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం చేసిన అధ్యక్షుడు సి.నర్సింగ్ రావ్, కార్యదర్శి ఖలీద్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ అడిషనల్ మోహన్ రావ్, ట్రేసా రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి, గౌతమ్ కుమార్ రాజీవ్ రెడ్డి, చెన్న కిష్టయ్య, చంద్రు నాయక్, తహశీల్దార్ లు మల్లికార్జున్, రాజు నాయక్, డి.టి సునీల్, దేవేందర్ తిరుపతయ్య, రాజగోపాల్, బాలప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబలకు ఆర్థిక సాయం అందజేత



**నాగర్ కర్నూల్, మే 21 ప్రజా జ్యోతి** బిజినపల్లి మండల పరిధిలోని నందివడ్డేమాన్ గ్రామంలో ఇటీవల అకస్మాత్తుగా మరణించిన కుటుంబనికి అదే గ్రామానికి చెందిన శెట్టి రాజేష్ కుమార్,విష్ణువర్ధన్ రెడ్డిలు ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.చింతి గారి ఉషమ్మ,(47) నక్క బాలస్వామి (48) ఇటీవల అకస్మాత్తుగా ఆకస్మికంగా మరణించారు వాళ్ళ కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉండడంతో కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్కరికి 5వేల రూపాయల నగదు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీఎంపిటిసి ఉషన్న ,చిన్నయ్య,వెంకటేష్,వీరస్వామి లు ఉన్నారు.

## కొండగట్టుకు బయలుదేరిన అంజన్న భక్తులు

**నంగునూరు( ప్రజా జ్యోతి)** హనుమాన్ మాల దీక్ష సందర్భంగా నర్మెట గ్రామంలో సుమారు 80 మంది ఆంజనేయస్వామి మాల వేశారు ఆంజనేయ భక్తులు దీక్ష విరమణకు ఏకధాటిగా బయలుదేరారు జై శ్రీరామ్ నినాదాలతో రంగధాంపల్లి లోని ఆంజనేయస్వామి దర్శనం చేసుకుని తదుపరి కొండగట్టుకు చేరుకుంటామని తెలిపారు



## రైతుల మేలుకొరకే భూభారతి చట్టం ప్రతి రైతు భూమిని సర్వే చేయించుకోవాలి

**రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు**

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 21:** రైతుల మేలుకొరకే భూభారతి చట్టం రావడం జరిగిందని ప్రతి రైతు భూ సర్వే చేయించుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలకు ఐదు జిల్లాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి అందులో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాలో సాలార్ నగర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగింది. ఇందులో భాగంగా బుధవారం నాడు ప్రతి రైతు భూ సర్వే చేయించుకోవాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సాలార్ నగర్ గ్రామంలో మొత్తం జనాభా 427 గాను అందులో ఫిమేల్ 206. మేల్ 221 ఉన్నట్లు వారు తెలిపారు. సాలార్ నగర్ గ్రామంలో రెవెన్యూ దాని కింద 122. సర్వే నెంబర్లకు 422. ఎకరాల 4 నాలుగు గుంటలు భూమి ఉన్నట్లు వారు తెలిపారు. ఈ భూసర్వే 1928 లో నిజాం కాలంలో సర్వే చేసి హద్దులు చూపినట్లు వారు తెలిపారు. ఇందులో భాగంగా మళ్లీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిజాం కాలంలో చేసినటువంటి సర్వేను భూభారతి చట్టం తీసుకొని వచ్చిందని వారు తెలిపారు. ఈ



భూభారతి చట్టాన్ని గ్రామ ప్రజలందరూ సహకరించి మళ్లీ మీ భూములను సర్వే చేయించి హద్దులను చూపించుకో గలరని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూసర్వే ఏడి కిషన్ రావు. సర్వే టీం అగ్రికల్చర్ ఏవో రాంపాల్. ఎంపీడీవో దేవన్న. ఇన్చార్జ్ ఎమ్మార్వో మాధవి. ఏపీఎం బాలకృష్ణ. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి. టీపీసీసీ నెంబర్ నరసింహారావు మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి. మాజీ సర్పంచ్ బంటు సత్యమ్మ. బంటు సాయిలు. బంటు నరసప్ప. సాయన్న గౌడ్. వెంకట్ రెడ్డి. పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ బాలస్వామి. సాలార్ నగర్ గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో పని చేసే వ్యక్తి ఎమ్మెల్యే శ్రీహరి

**నర్వ మే 21 ప్రజా జ్యోతి :** నియోజకవర్గ అభివృద్ధికి,ప్రజల కోసం చేయాలనుకున్న పని కోసం హామీ ఇచ్చాడు అంటే ఆ పనిని తెచ్చుకొనుట కొరకు ఎంత దూరమైనా వెళ్లి మంత్రి నైనా,అది ముఖ్య మంత్రి నైనా కలిసి వాళ్లను మెప్పించి అవసరమైన పనులను తెచ్చుకునే వ్యక్తి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు.బుధవారం నర్వ మండల కేంద్రంలోని జాంద్రగుట్ట వద్ద నిర్మించనున్న జూనియర్ కాలేజ్,క్రీడా మైదాన స్థలాన్ని ఎమ్మెల్యేతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన నర్వ మండల కేంద్రంలో ఇంత అనువైన స్థలాన్ని ఇంత పెద్ద మొత్తంలో కేటాయించడం అభినందనీయం అన్నారు.నేను స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం తీసుకున్న రోజు నుండి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నా నియోజకవర్గంలోని ప్రతి మండలానికి క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా క్రీడలను ప్రోత్సహించి విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యతలను వెలికి తీసి ఎంతోమంది విద్యార్థులను క్రీడాకారులను చేయాలనే సంకల్పంతో ఉందన్నారు.త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాలతో పాటు



నియోజకవర్గ,మండల,గ్రామాలకు క్రికెట్ కిట్టు ను అందజేయాలని నిర్ణయించడం జరిగింది అన్నారు.అది మొట్టమొదటగా నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గం నర్వ మండలం నుండి ప్రారంభించి ప్రతి గ్రామానికి క్రికెట్ కిట్టు ను అందిస్తానన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మీసం చెన్నయ్య సాగర్,ఎంపీడీవో శ్రీనివాసులు,తాసిల్దార్ మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి కృష్ణారెడ్డి,ఎన్ శ్రీనివాసరెడ్డి, యూత్ అధ్యక్షుడు అశోక్, ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పునః ప్రారంభం రోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు

**-డీఈవో ఏ రమేష్ కుమార్**

**నాగర్ కర్నూల్, మే 21 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివివే విద్యార్థులకు నూతన విద్యా సంవత్సరం పునః ప్రారంభం రోజునే పాఠ్య పుస్తకాలు అందజేసేందుకు చర్యలు చేపట్టినట్లు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ తెలిపారు.బుధవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని పాఠ్యపుస్తకాల గోదాం నుండి 20 కేజీబీవీలు,28 రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలకు తరలించే పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని రమేష్ కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ వచ్చేనెల జూన్ 12న, ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయని, ఆరోజు నాటికే విద్యార్థుల చేతిలో పుస్తకాలు ఇవ్వనున్నట్లు డిఈఓ తెలిపారు.1వ తరగతి నుంచి 10 తరగతి వరకు పూర్తిస్థాయిలో పుస్తకాలు ఇస్తున్నట్టు వివరించారు.పుస్తకాలను విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేజీబీవీలు,గురుకుల పాఠశాలలకు నేరుగా జిల్లా స్థాయి నుండి చేరవేస్తున్నట్లు డిఇఓ తెలిపారు. ఆయా పాఠశాలల ప్రిన్సిపల్ లకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా పంపిణీ చేసిన వివరాలను రిజిస్టర్లో పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ,రెసిడెన్షియల్,ే కజీబీవీ,జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న 70,390 మంది విద్యార్థులకు 3,98,660 పాఠ్యపుస్తకాలు అవసరం కాగా ఇప్పటివరకు 80% పుస్తకాలు జిల్లాకు చేరుకున్నాయని,ఈనెల చివరి వరకు మండలాలకు చేరవేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెక్స్ట్ బుక్ మేనేజర్ మానపాడు నరసింహ,పర్యవేక్షకులు నాగేందర్, వెంకటేశ్వర్లు శెట్టి,శివ కుమార్,తదితరులు పాల్గొన్నారు.






## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**నాగర్ కర్నూల్, మే 21 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలు పై జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్,జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా ధాన్యం కొనుగోలు వేగవంతంగా చేయాలన్నారు.రానున్న 15 రోజులు ఎంతో కీలకమని,ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు,రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ట్యాబ్ ఎంట్రీ, మిల్లర్ అక్నాలెడ్జ్మెంట్,తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.గోనె సంచులు,టార్పాలిన్లు సరిపడా అందుబాటులో పెట్టుకోవాని,రైస్ మిల్లర్లతో న్నతాధికారులు చర్చించాలని,జిల్లాల్లో గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిత్యం తనిఖీ చేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని,రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని,హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఓపీఎంఎస్ లో నమోదు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు జమ అవుతుందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారులు హైదర్ అలీ,రాజేందర్,డిఆర్డిఓ పిడి చిన్న ఓబులేసు,డి సి వో రఘునాథ రావు, సంబంధిత అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల సమీక్ష సమావేశం

**ప్రజాజ్యోతి వర్గల్ :** మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి పనుల పైన గత ఆర్థిక సంవత్సరం (ఆర్థిక సంవత్సరం 2024-25) మండలంలో ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందాల ద్వారా 16వ విడత సామాజిక తనిఖీ నిర్వహించడం జరిగింది. ఇందుకు సంబంధించి ప్రజా వేదిక ( Public Hearing)నేడు మండలంలోని "రైతు వేదిక"లో అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ బాలకృష్ణ గారి అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి ప్రజా వేదికలో వివిధ గ్రామ పంచాయతీలలో నిర్వహించిన పనులలో జరిగిన పొరపాట్లను తనిఖీ బృందం సభ్యులు వేదిక దృష్టికి తేవడం జరిగింది. అట్టి పొరపాట్లకు గాను బాధ్యులపై రూ. 7000/- ఫైన్ విధించారు. అదే విధంగా రూ. 7400/- రికవరీకి ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో %ఝాణ% లు శివాజీ గారు, శ్రీనివాస్ గౌడ్ గారు, %ూఎఎబఇంఎవఅ ాతీఱట% గారు, %జీుజా% సంతోష్ రెడ్డి గారు,%ూ౹ా% పాండురంగం గారు,%ణ౹ా% లు, స్థానిక %ఫీణూ ఖీఎష్ట్రవఅనవతీ,ఫీూ ఖుశ్రీవవఎ% గారు, %ఝూా% జనార్ధన్ గారు %ూా% లు, అన్ని గ్రామ పంచాయతీల పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, %ఖీూ% లు హాజరైనారు.



# బిల్లులు ఇవ్వకుండా సోషల్ ఆడిట్ ఎలా నిర్వహిస్తారు

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య
- ప్రజా వేదికలో పిడికి మెమొరాండం అందజేత
- కూలీల సమస్యలకు నిరసనగా నాయకుల బైఠాయింపు

**యాచారం, మే 20 (ప్రజాజ్యోతి):** సోషల్ ఆడిట్ ప్రజావేదికను బహిరంగంగా నిర్వహించకుండా మీటింగ్ హాల్లో నిర్వహించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య అన్నారు. ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించకపోవడాన్ని నిరసిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆ నాయకులు మంగళవారం ఐకెపిలో నిర్వహించిన ప్రజా వేదికలో బైఠాయించి ధర్నా నిర్వహించి అనంతరం పిడికి వినతి అందజేశారు. కూలీలకు సకాలంలో డబ్బులు ఇవ్వకపోవడం వల్ల ఉపాధి హామీలో 12,000 మంది కూలీలు పనిచేస్తుండగా క్రమంగా వీరి సంఖ్య తగ్గి 2,000 మంది కూలీలు మాత్రమే పనిచేస్తున్నారని అన్నారు. ప్రధానంగా ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు రెండు నెలలుగా బిల్లులు చెల్లించకపోగా సోషల్ ఆడిట్ ఎలా నిర్వహిస్తారని అధికారులను నిలదీశారు. 2000 మంది మాత్రమే పనిచేస్తున్న కూలీలకు పని ప్రదేశంలో వసతుల కల్పన కరువైందని అన్నారు. వసతుల కల్పన అగమ్య గోచరంగా ఉంటే




కూలీలకు జాబ్ కార్డులు ఇవ్వడం లేదన్నారు. కొన్ని గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు లేక సీనియర్ మేట్లు పనిచేస్తున్నారని అన్నారు. సీనియర్ మేట్లను ఎఫ్ఎలుగా ప్రమోట్ చేయాలన్నారు. సీనియర్ మెట్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వడంతో పాటు కూలీల ఇతర సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం





బిన్ మహఫుజ్ మస్జీద్ ఆవరణలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.సమావేశానికి వివిధ పార్టీలు,ప్రజా సంఘాల నాయకులు హాజరై వక్ఫ్ సవరణ చట్టంపై అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఈ సందర్భంగా వక్ఫ్ కాంప్లెక్స్ మేనేజింగ్ కమిటీ కార్యదర్శి పఠాన్ అబ్దుల్లా ఖాన్ మాట్లాడుతూ ఇది ముస్లిం మైనారిటీల్లోని పేదవర్గాలను ఆదుకునేందుకు ఏర్పాటు చేసిన వక్ఫ్ సంస్థను నిర్వీర్యం చేసేందుకు బి జె పి పన్నుతున్న కుట్ర అని,గతంలో ముస్లిమేతరులు కూడా వక్ఫ్ కోసం భూములు దానం చేసేవారన్నారు.వక్ఫు బోర్డు చట్ట సవరణకు వ్యతిరేకంగా నిర్వహించనున్న సభకు అత్యధికంగా హాజరై విజయవంతం చేయాలని అభ్యుదయ వాదులను కోరారు.సీపీఐ రాష్ట్ర నాయకుడు ఆనంద్ జీ మాట్లాడుతూ బీజేపీ అమలు చేయనున్న రాజ్యాంగం వేరని, మనువాద సిద్ధాంతం అమలు చేసే ప్రయత్నంలో భాగంగానే బలహీన వర్గాలపై దాడి చేస్తున్నారని అన్నారు.ఆరెస్సెస్,జన్ సంఘ్ సంస్థలు తప్పా అందరూ బీజేపీ చర్యలను వ్యతిరేకమన్నారు. సీపీఎం నాయకుడు ఆర్.శ్రీనివాస్ మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేక ఉద్యమానికి తమ పార్టీ మద్దతు ఉంటుందని బడుగులపై, రాజ్యాంగంపై కేంద్ర ప్రభుత్వానికి ఉన్న ప్రేమకు నిదర్శనం పార్లమెంటులో కేంద్ర హోమ్ శాఖా మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలేనని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ నే అవమానించారన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు వంకేశ్వరం నిరంజన్ మాట్లాడుతూ జనాభాలో అధిక శాతంలో ఉన్న దళితులూ,బలహీన వర్గాల నుంచి ముస్లింలను వేరు చేసేందుకు బీజేపీ పన్నిన కుట్రఅని అందుకే హిందూ,ముస్లిం వేరని ప్రచారాలు చేస్తున్నారని క్రమంగా ఇది బలహీన వర్గాల ఐక్యతను చెడగొట్టి అందరినీ విడగొట్టి మను సిద్ధాంతాన్ని అమలు చేయడమే వారి లక్ష్యమన్నారు.అంబేద్కర్ జాతర కమిటీ అధ్యక్షుడు గద్దం విజయ్ మాట్లాడుతూ బీజేపీ చర్యలకువ్యతిరేకంగా తమపార్టీ పోరాటం చేస్తుందని నాగర్ కర్నూలులో కూడా పోరాటనికి తాము మద్దతిస్తామన్నారు.క్రిష్టియన్ సంఘం నాయకుడు పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ,బీజేపీ నాయకులు మైనార్టీల వెంటపడ్డారని,అంబేద్కర్ లాంటి మేధావి రాసిన రాజ్యాంగాన్ని చదువురాని పాలకులు పక్కన పెడుతున్నారని విమర్శించారు.ఎంఆర్పీఎస్ నాయకుడు గూట విజయ్ మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేక పోరాటానికి మద్దతు తెలిపారు.కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు హబీబ్-ఉర్-రహమాన్ మాట్లాడుతూ పేద ముస్లిం పిల్లలకు చదువు చెప్పే సంస్థలన్నింటిని బీ.జే.పీ నాయకులు నిర్వీర్యం చేయాలనీ చూస్తున్నారని అన్నారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఖాజాబాబా మాట్లాడుతూ రైతుల.బీజేపీ ప్రభుత్వం విద్యార్థుల నిరుద్యోగుల సమస్యలను పక్కకుపెట్టి మైనార్టీల వెంట పడిందని విమర్శించారు.ఆవాజ్ కమిటీ జిల్లా కన్వీనర్ సలీం మాట్లాడుతూ పేద ముస్లిం లకు మేలు చేస్తామని చెప్పి,చట్టం సవరణ చేసి వక్ఫ్ ఆస్తులపై బీజేపీ ప్రభుత్వం కన్ను వేసిందని అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జెడ్పి మైదానంలో మే 31న నిర్వహించనున్నభారీ బహిరంగ సభను విజయవంతం చేయాలనీ కోరారు.కార్యక్రమంలో వక్ఫ్ బచావో యాక్షన్ కమిటీ నాయకులు హమీద్,ఆజాం,అలీమ్,ఖాజా మైనోద్దీన్,నిజాం,సుల్తాన్,మాజీ కౌన్సిలర్ ఇసాఖ్, హజ్ కమిటీ ప్రెసిడెంట్ షేక్ ఫరీద్ అహ్మద్,వివిధ సంఘాల ముస్లిం నాయకులు యాకుబ్ బావజీర్, సాదిక్ పాషా,హబీబ్ ఖాన్,వక్ఫ్ మేనేజింగ్ కమిటీ కోశాధికారి అనీస్ అహ్మద్ ఖాన్,రఫీ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నసీర్ అహ్మద్,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తాం

**సిద్ధిపేట( ప్రజా జ్యోతి ):** దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సూచించిన ఆశలను కొనసాగిస్తామని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ సిద్ధిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పొన్నాల వద్ద ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రయోజనాల కోసం ఎన్నో ఆర్థిక సంస్కరణ తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ రాజీవ్ గాంధీకి దక్కుతుందని అన్నారు. దేశాన్ని రాజీవ్ గాంధీ హయాంలో ఆర్థికంగా ఎంతో ముందుకు తీసుకువెళ్తే బిజెపి ప్రభుత్వం దేశాన్ని అప్పుల పాలు చేశారని ఆరోపించారు. ఆదాని అంబానీలకు దోచిపెడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. గాంధీ కుటుంబం అంతా దేశానికోసం ప్రాణాలు అర్పించిన త్యాగధనుల కుటుంబమని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బిజెపి ప్రభుత్వం చేసిన అవినీతిని బట్టబయలు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు మంచి పాలనను అందిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దం లక్ష్మి గంప మహేందర్ బొమ్మల యాదగిరి మార్క సతీష్ గౌడ్ గ్యాదరి మధు కలీముద్దీన్ పూజల గోపి దాస్ అంజయ్య వహాబ్ మెరుగు రాజు చండి శ్రీనివాస్. కవిత మార్క పద్మ రజిని సన సాయి ప్రతాప్ రాకేష్ పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని పరిశీలించిన

**రాయపోల్ మే 21 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక స్థాయి నుంచే విద్యను బలోపేతం చేయడానికే ప్రభుత్వం ఉపాధ్యాయులకు వృత్యాంతర శిక్షణ ఇవ్వడం జరుగుతుందని మెదక్ డైట్ కళాశాల ప్రధానోపాధ్యాయులు, శిక్షణ తరగతుల రాష్ట్ర పరిశీలకులు గంగయ్య అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని ప్రాథమిక తరగతులకు ఉపాధ్యాయులు ఏ విధంగా విద్య బోధన చేయాలనే అంశాల పైన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి వృత్యంతర శిక్షణలో భాగంగా రాయపోల్ మండలంలో నిర్వహిస్తున్నటువంటి శిక్షణ తరగతులను పరిశీలించడం జరిగిందన్నారు. అలాగే పరిశీలించిన అంశాలను ఉపాధ్యాయులతో పంచుకోవడం జరిగిందన్నారు. ఇంగ్లీష్ సబ్జెక్ట్ పై జరుగుతున్న శిక్షణలో ఆక్టివిటీని అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలతోని ప్రాథమిక విద్య బలోపేతం అవుతుందన్నారు. అలాగే పరిసరాల విజ్ఞాన శాస్త్ర శిక్షణ తరగతులను పరిశీలించి పరిసరాలు అంటే మనం నివసిస్తున్న పరిసరాలను అవలోకన చేసుకుంటూ విద్యార్థులకు అద్భుతమైన బోధన అందించాలని వారు ఉపాధ్యాయులకు సూచించారు. శిక్షణ తరగతులలో ఏర్పాటు చేసిన వసతులు ఉపాధ్యా యులకు అందుబాటులో ఉన్నాయని పరిశీలకులు సంతృప్తి చెందారు. ఈ శిక్షణ తరగతులలో నేర్చుకున్న అంశాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని పాఠశాలలో అమలు చేస్తూ విద్యార్థులకు విద్యాబోధన చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పిలుపాల్గొన్నారు.

# నర్వ ను ఆదర్శ మండలం గా చేయడమే లక్ష్యం



**నర్వ మే 21 ప్రజా జ్యోతి :** నర్వ మండల అభివృద్ధి విషయంలో ఎన్ని అవమానాలు పడ్డ,ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా మండల అభివృద్ధి కోసం ఎన్నికలకు ముందు మాట ఇచ్చినా..ఇప్పుడు కూడా మాట ఇస్తున్నానని నర్వ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి ఆదర్శ మండలం గా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం నర్వ మండల కేంద్రంలోని జాంద్రగుట్ట వద్ద జూనియర్ కళాశాల,క్రీడా మైదానం ఏర్పాటుచేసిన స్థలాన్ని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నా ఎమ్మెల్యే పదవి ముగిసే వరకు నర్వ మండలానికి దాదాపుగా 70 నుండి 80 కోట్ల నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తానన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మక్తల్ నియోజకవర్గం లోనే నర్వ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఈ మండలం కి ఇది లేదు అనే విధంగా అభివృద్ధి చేసి చూపిస్తా అన్నారు. నన్ను ఈ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నర్వ మండలం నుండి అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించినందుకు అన్ని మండలాన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కోరిక ఉందన్నారు. గతంలో నర్వ మండలాన్ని అడిగిన పరిస్థితి లేదు. ఈరోజు మండలంలో ఇది లేదు అనకుండా ప్రతిదీ కూడా తీసుకొచ్చి ఈ మండలాన్ని అభివృద్ధి చేయాలని ఆలోచన చేస్తున్నామన్నారు. నేను అభివృద్ధి చేస్తున్నాను అంటే నా నియోజకవర్గంలో నా మండలం కాబట్టి చేస్తున్నాను. కానీ నేను అడగంగానే నర్వ గ్రౌండ్ ను చూడకుండా ఎందుకని అడగకుండా నర్వ మండల కేంద్రంలో కొత్త గ్రౌండ్ ను ఏర్పాటు చేసుకున్నాం మాకు నిధులు కావాలన్నా మరుక్షణమే ఎన్ని నిధులు కావాలని అడిగి మరీ 60 లక్షల నిధులను కేటాయించడం జరిగిందన్నారు. త్వరలోనే కాలేజీ నిర్మాణంతోపాటు క్రీడా మైదానం ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆరు నెలల్లోనే కంప్లీట్ చేసుకుని రానున్న విద్యా సంవత్సరంలో నర్వ మండల విద్యార్థులు క్రీడలను, ఎన్ పి ఎల్ మ్యాచ్ లను ఇదే క్రీడా మైదానంలో ఆడించాలన్నారు. త్వరలో పనులను పూర్తి చేసుకొని నర్వ జూనియర్ కళాశాల, నర్వ క్రీడా ప్రాంగణం అనే పేరుతో ఏర్పాటు చేసుకొని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ చేతులమీదుగానే గొప్పగా ప్రారంభించు కుందామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్,ఎంపిడిఓ శ్రీనివాసులు, తహసీల్దార్ మల్లారెడ్డి,కాంగ్రెస్ జిల్లా నాయకులు కృష్ణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శరన్,ఇతర అధికారులు కాయకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు -అన్నదాతలకు అవగాహన కార్యక్రమం

**జగదేవపూర్, మే 21(ప్రజాజ్యోతి):** ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని పరిశోధన ఫలితాలను క్షేత్రస్థాయిలో రైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని అందించాలనే సదుద్దేశంతో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు నేరుగా రైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని అందించడానికి వ్యవసాయ శాఖ సంయుక్త సహకారంతో ఈ నెల 5వ తేదీ నుండి జూన్ నెల 13వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి యు . వసంతరావు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వానాకాలం ప్రారంభంలోనే రైతులకు వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు సంబంధించి వివిధ అంశాలపై అవగాహన కల్పించడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలోని రైతులకు వ్యవసాయంలో వస్తున్నటువంటి నూతన సాంకేతిక అంశాలను అవగాహన పరచడంతో పాటు అధిక దిగుబడులను ఇచ్చేటువంటి నూతన వంగడాలు మరియు రకాల పై శిక్షణతో పాటుగా ముఖ్యంగా యూరియా వాడకం తగ్గించడం, మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాల గూర్చి, విత్తన కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి, భూగర్భ జలాల పరిరక్షణ కోసం సాగు నీటి వినియోగం పై అవగాహన, పంటల మార్పిడి, చెట్ల పెంపకం పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల గూర్చి విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించడంలో భాగంగా ఈ నెల 22 వ తేదీన (రేపు) అలీరాజపేట గ్రామ పంచాయతీ కార్యాలయం నందు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి జగదేవపూర్ పరిధిలోగల రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని వ్యవసాయ సాంకేతిక అంశాలపై విస్తృత అవగాహన పెంచుకోవాలని రైతులకు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల బృందం అలీరాజపేట గ్రామం విచ్చేసి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని కావున రైతులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పిడుగు పాటుకు.. పాడి ఆవు మృత్యువాత

**- ప్రభుత్వం సహాయం చేయాలంటూ.. రైతు విజ్ఞప్తి**

**కోహెడ, మే 21 (ప్రజా జ్యోతి):** రాత్రి వర్షానికి ఓ రైతు ఇంట్లో విషాదాన్ని మిగిల్చింది. కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో.. పిడుగు పడిన ఘటనలో.. ఓ పాడి ఆవు మృతి చెందింది. గ్రామానికి చెందిన పాడి రైతు వరికోల్ సుధాకర్ రోజులాగే మంగళవారం రాత్రి తన పాడి ఆవును వ్యవసాయ పొలంలో కట్టేసి ఉంచారు. తెల్లవారుజామున పాలు పితికేందుకు పొలం వద్దకు వెళ్లేసరికి ఆవు కింద పడి ఉండటాన్ని గమనించారు. వెంటనే పశు వైద్యాధికారికి సమాచారం అందించడంతో.. ఘటన స్థలంలో ఉన్న ఆవును, వైద్యుడు పరిశీలించి పిడుగు పడటం వల్ల మృతి చెందిందని నిర్ధారించారు. ఈ ఆవు కుటుంబానికి, ఆర్థికంగా ప్రధాన ఆధారంగా ఉండేదని, ఆకస్మాత్తుగా మృతి చెందడంతో.. ఊపిరి ఆగినట్లైంది. తన కుటుంబం జీవనోపాధి కోల్పోయిందని సుధాకర్ వాపోయారు. ఈ ఘటనలో రైతుకు సుమారు రూ. 90,000 నష్టం వాటిల్లినట్టు.., బాధిత రైతు కుటుంబ సభ్యులు కన్నీరవుతున్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరుతున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వంగ రాజేశ్వర్ రెడ్డి

**నంగునూరు( ప్రజా జ్యోతి) :** నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన రేకులపల్లి కిషన్ రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వంగ రాజేశ్వర్ రెడ్డి





# వరి ధాన్యం వర్షార్పణం

**రాయపోల్ మే 21 ప్రజా జ్యోతి :** ఆరుగాలం కష్టపడి పండించిన పంటను విక్రయించడానికి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన అన్నదాతలకు అకాల వర్షం కారణంగా నిరాశే మిగిలింది. బుధవారం తెల్లారుజామున, సాయంత్రం కురిసిన భారీ వర్షాలకు రాయపోల్ మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల వద్ద వసతులను ఏర్పాటు చేయలేక పోయింది. అకాల వర్షాలు కురిస్తే ధాన్యం కాపాడుకోలేని స్థితిలో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాలలో వర్షం నుంచి పంటలు కాపాడుకోవడానికి టార్పలిన్ కవర్లను సబ్సిడీ రూపంలో ప్రభుత్వం విక్రయించాల్సి ఉండగా, ఇంతవరకు ఎక్కడా కూడా ఇలాంటి చర్యలు చేపట్టలేదు. అందుబాటులో టార్పలిన్ కవర్లు లేకపోవడంతో కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ఆరునెలలు కష్టపడి పండించిన పంట తీరా విక్రయించి చేతికి డబ్బులు అందే సమయంలో అకాల వర్షం కురిసి ధాన్యం మొత్తం తడిసిపోవడంతో ఇప్పుడు మా పరిస్థితి ఏంటని అన్నదాతలు బోరున విలపిస్తున్నారు. తడిసిన ధాన్యం కూడా ప్రభుత్వమే మద్దతు ధరను కల్పిస్తూ కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలులో జాప్యం జరుగుతుండటంతో పూర్తిస్థాయిలో ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కోహెడ మండలంలో డ్రగ్స్ నిర్మూలనకు పోరాట యాత్ర విజయవంతం

**కోహెడ, మే 21 (ప్రజా జ్యోతి):** కోహెడ మండల కేంద్రంలో డ్రగ్స్ నిర్మూలనకు సంబంధించి చేపట్టిన పోరాట యాత్ర విజయవంతంగా ముగిసింది. ఐకెపి భవనం నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం అయ్యారు. వారు ర్యాలీగా బయలుదేరి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు భారీగా ర్యాలీ నిర్వహించగా, డ్రగ్స్ వినియోగం వల్ల కలుగుతున్న హానికర ప్రభావాలపై అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు.ర్యాలీ అనంతరం పాల్గొన్న ప్రతినిధులు, సంస్థలు, యువతకు అధికారులు అభినందనలు తెలిపారు. డ్రగ్స్ ముప్పు నుండి సమాజాన్ని రక్షించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత నిర్వహించాలని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కోహెడ మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బోయిని నిర్మల, మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు బోయిని లక్ష్మణ్, సామాజిక కార్యకర్తలు గవ్వ వంశీధర్ రెడ్డి, వలస సుభాష్, సిడిపిఓ జయ, హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి, జేఏసీ కోఆర్డినేటర్లు మేకల వీరన్న యాదవ్, ద్యాగల సారయ్య, ఏపీఎమ్ తిరుపతి, మహిళా జేఏసీ నాయకురాలు గాండ్ల పద్మ, కోడూరి శ్రీదేవి, జేఏసీ నాయకులు తాళ్లపల్లి జగన్, ముంజ సంపత్, బోయిని శ్రీనివాస రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అకాల వర్షం వల్ల తడిసి ముద్దైన వారి ధాన్యం

**ఐకేపి కేంద్రాల్లో దాన్యం నిలువలు**

**కొనుగోలు చేయడంలో తీవ్ర జాప్యం**

**అధికారుల తీరుపై రైతుల ఆగ్రహం**



**రాయపోల్.మే 21 ప్రజా జ్యోతి:** అకాల వర్షానికి రాయపోల్ మండల కేంద్రంలోని ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసి ముద్దయింది. బుధవారం తెల్లవారుజామున. సాయంత్రం కురిసిన భారీ వర్షానికి రైతుల ధాన్యం తడిసిపోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. గత నాలుగు రోజుల నుంచి వరి ధాన్యం ఎండ పోసుకున్నప్పటికీ అకాల వర్షం రావడంతో ధాన్యం తడిసిపోవడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. కొనుగోలు కేంద్రానికి భారీగా ధాన్యం రావడంతో ఐకెపి అధికారులు ఇప్పటివరకు నిరంతరం కృషి చేస్తూ లారీలను తరలించినప్పటికీ అకాల వర్షానికి రైతుల వరి ధాన్యం తడిసిపోయింది. దీంతో రైతులు దిగాలు చెందుతూ తమ పరిస్థితి ఏమిటని రైతులు ఆందోళన చెందుతున్నారు. కాగా ఈ విషయం తెలుసుకున్న ఐకెపి ఎపిఎం కిషన్. మండల ఆర్ ఐ రాజమౌళి లు రాయపోల్ ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. వెంట వెంటనే తూకం వేసి లారీల ద్వారా ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని ఐకెపి సిబ్బందికి ఆదేశించారు. అకాల వర్షాలు ఉన్నందున మ్యాచర్ వచ్చిన పరిధాన్యం ను ఆలస్యం చేయకుండా తొందరగా ధన్యం తరలించే విధంగా ఐకెపి సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని వారు ఆదేశించారు. కాగా రైతులు తమ గోడును వెలబోసుకున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకుందామనుకున్న క్రమంలో ధాన్యం తడిసిపోవడం. పని విడిచిపెట్టి కేంద్రంలోని రోజుల తరబడి ఉండడం ఇబ్బందిగా మారిందని అధికారులు స్పందించి కొనుగోలు వేగవంతం చేయాలని రైతులు పేర్కొంటున్నారు. తడిసిన వరి ధాన్యాన్ని వెంటనే రైతులు కోరుతున్నారు.

# పేదల భూమిలో సబ్‌స్టేషన్ సరి కాదు

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చిట్యాల శేఖర్**




**కోహెడ, మే 21 (ప్రజా జ్యోతి):** గొట్లమిట్ట గ్రామంలో పేదల భూముల్లో సబ్ స్టేషన్ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చిట్యాల శేఖర్ కోహెడ మండల డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సబ్ స్టేషన్ కోసం సేకరిస్తున్న భూములు అసైన్మెంట్ ల్యాండ్లు. ఆ భూములు నిరుపేదలకు ప్రభుత్వమే పట్టాలు ఇచ్చింది. ఇప్పుడు మళ్లీ అదే ప్రభుత్వం ఆయా భూములను తాకట్టు వేయడం సరికాదు. గ్రామంలో సుమారు 20 నుండి 30 ఎకరాల వరకు ప్రభుత్వ భూమి అందుబాటులో ఉంది. అట్టి పరిస్థితుల్లో పేద రైతుల భూములను తీసుకోవడం అన్యాయమైని నిర్ణయం. ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కందుకూరు అంతయ్య, గ్రామ ప్రజలైన రాజలింగం, శంకర్, శీను, మహేష్, రామయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళులర్పించిన పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, మే 21 (ప్రజా జ్యోతి):** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా, అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి 21వ శతాబ్దాలంలోకి సాంకేతిక విప్లవానికి తీసుకొచ్చారని వారి చొరవతోనే మనం ప్రస్తుత టెక్నాలజీ వాడుతున్నాం అన్నారు. ఇందిరా గాంధీ గరిభి హటావో , పీవీ నరసింహారావు ఆర్థిక విప్లవం , రాజీవ్ గాంధీ సాంకేతిక విప్లవం, నెహ్రూ పంచవర్ష ప్రణాళికల మననం చేసుకుంటున్నాం అని తెలిపారు. రాజీవ్ గాంధీ సాంకేతిక విప్లవం తోపాటు18 సంవత్సరాలకే ఓటు హక్కు, పంచాయతీ రాజ్ చట్టం ,డిల్లీ నుండి గల్లి దాకా జవహర్ రోజఘర్ పథకాన్ని తెచ్చారన్నారు. రాజీవ్ వర్ధంతి సందర్భంగా వారి సేవలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, ఎండి హసన్, చిత్తారి పద్మ రవీందర్, వల్లపు రాజు, పున్న లావణ్య సది, వెన్న రాజు, బూరుగు కృష్ణస్వామి తోపాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## సాంకేతిక విప్లవానికి నాంది రాజీవ్ గాంధీ.

**మెదక్ (ప్రజాజ్యోతి) :** దేశానికి సాంకేతికతను తీసుకుని వచ్చి ప్రపంచంలో టెక్నాలజీ విప్లవంలో భారత్ ను నిలిపింది రాజీవ్ గాంధీనేనని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. బుధవారం మెదక్ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ వర్ధంతి ని పురస్కరించుకుని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో పేదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ ఛైర్మన్ చంద్రపాల్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మేడి మధుసూదన్ రావు, తాజా మాజీ కౌన్సిలర్ లు లక్ష్మీనారాయణ, దుర్గ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాధర్, ఉమర్, శంకర్, నాగిరెడ్డి, శ్రీనివాస్ చౌదరి, గాడి రమేష్, దేవుల, దాయర రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్, సలీమ్, స్వరూప, సూఫి, ముజాంబిల్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఆవిష్కరణకు సిద్ధమైన 12 అడుగుల బసవేశ్వరుని కాంస్య విగ్రహం రూపొందించిన శిల్పి బసవరాజ్

**జహీరాబాద్, మే 21( ప్రజా జ్యోతి న్యూస్ :** తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ శిల్పి డాక్టర్ హోతి బసవరాజ్ న్యాల్కల్ నివాసి చేతిలో రూపుదిద్దుకున్న 12 అడుగుల మహాత్మా బసవేశ్వరుని కాంస్య విగ్రహం మే 23, 2025న జహీరాబాద్‌లోని హుగ్గెలి క్రాస్ రోడ్ ఆవిష్కరణకు సిద్ధమైంది. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వహస్తాలతో ఉదయం 11:30 గంటలకు ఈ విగ్రహాన్ని ప్రారంభించనున్నారు. విగ్రహ నిర్మాణ వివరాలు ఈ మహాత్మా విశ్వగురు బసవేశ్వరు ని విగ్రహాన్ని రెండు టన్నుల పంచలోహాన్ని ఉపయోగించి, 12 అడుగుల ఎత్తులో రూపొందించారు. 25 మంది పనివారితో ఆరు నెలల సమయం పట్టిందని శిల్పి డాక్టర్ హోతి బసవరాజ్ తెలిపారు. తన సొంత తాలూకా అయిన జహీరాబాద్‌లో తాను రూపొందించిన ఈ విశ్వగురు బసవేశ్వర కాంస్య శిల్పాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన వ్యక్తం చేశారు. కృతజ్ఞతలు స్వాగతం తెలిపారు.జహీరాబాద్ లింగాయత్ సమాజం సభ్యులందరికీ, విగ్రహ నిర్మాణానికి సహకరించిన రాజకీయ ప్రముఖులకు, నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు .



# కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం





**హుస్నాబాద్, మే 21 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహించగా మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. బ్లాక్, వార్డు అధ్యక్షుల దరఖాస్తులు పీసీసీ పరిశీలకులు పవన్ మల్లాది స్వీకరించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పీసీసీ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు పీసీసీ పరిశీలకులు వచ్చారన్నారు. అక్కన్న పేట, కోహెడ, హుస్నాబాద్ మండలాల సన్నాహక సమావేశాలు జరిగాయని హుస్నాబాద్ పట్టణంలో సంస్థాగత పార్టీ పునఃవ్యవస్థిరణ చేసుకున్నాం అన్నారు. ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్రభుత్వం కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ నేతల ద్వారా ప్రజలకు చేరాలన్నారు. పట్టణంలో 6గురు పార్టీ కౌన్సిలర్లు ఉండేదని స్థానిక సంస్థలు మనం గెలవాలన్నారు. 20 వార్డులకు 20 మంది అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులతో ప్రతివార్డుకు యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ, మహిళా కాంగ్రెస్, ఎస్సీ సెల్, బీసీ సెల్, ఎస్టీ సెల్ అన్ని రకాల అనుబంధ సంఘాల కమిటీ వేసుకొని ముందుకు పోతున్నాం అన్నారు. సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఆర్టీసి బస్సు ప్రయాణం, సన్న వడ్లకు బోనస్ ఇలా ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకోవాలన్నారు. వార్డుల్లో పని చేస్తామనుకునే నాయకులు పవన్ మల్లాదికి అప్లికేషన్ లు ఇవ్వండన్నారు. 20 డివిజన్ లలో మీరే కూర్చుని ఎవరు అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు అని మీరే ఏకగ్రీవంగా ఎంపిక చేసుకొని పేర్లు ఇవ్వాలన్నారు. మీ అందరి ఆశీర్వాదంతో మంత్రి అయిన అనేక కార్యక్రమాలు చేస్తున్న మనం చేస్తున్న పనులు ఎమ్మెల్యేగా చేస్తున్న అభివృద్ధి ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో 20 వార్డులకు 20 గెలవాలన్నారు. శాసన సభ ఎన్నికల్లో కష్టపడ్డాం గెలిచాం పార్లమెంట్ ఎన్నికల్లో, ఎమ్మెల్సీ ఎన్నికల్లో మెజారిటీ వచ్చిందన్నారు. ఆ ఎన్నికల్లో ఎలా కష్టపడ్డారో స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడాలన్నారు. నేను కూడా నా ఎన్నిక కన్నా ఎక్కువ కష్టపడత వార్డుల వారిగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం మైనార్టీ లకు కుట్టు మిషన్ లు ఇస్తున్నాం అని తెలిపారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు అభివృద్ధి, ఉమ్మాపూర్ వద్ద ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నాం, పట్టణ అభివృద్ధి చేస్తున్నాం వ్యాపారస్తుల సహకారంతో పెండింగ్ లో ఉన్న రోడ్డు పూర్తి చేస్తున్నాం అన్నారు. ప్రతి వార్డుల్లో పార్టీ కార్యక్రమం జరగాలి కష్టపడ్డ వారే నాయకులుగా మారుతారన్నారు. రాబోయే ఎన్నికల్లో హుస్నాబాద్ లో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలి అని తెలిపారు. పట్టణంలో జంక్షన్ ల సుందరీకరణ చేశాం, 2 కోట్లతో బస్ స్టేషన్ అభివృద్ధి చేశాం అన్నారు. మహా సముద్రం గండి టూరిజం ప్రాజెక్ట్ అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. హుస్నాబాద్ నుండి రామవరం కు డబుల్ రోడ్డు వస్తుందన్నారు. హుస్నాబాద్ టౌన్ నుండి రాజీవ్ రహదారి కి ఫోర్ లైన్ రోడ్డు అవుతుందన్నారు. హుస్నాబాద్ లో 150 పడకల ఆసుపత్రికి స్థలం చూసాం అని తెలిపారు. ఈ ప్రాంత రైతాంగానికి గౌరవెల్లి కాలువల తవ్వడానికి భూసేకరణ వేగవంతంగా జరుగుతుందన్నారు. హుస్నాబాద్ పక్కన చౌటపల్లి లో పారిశ్రామిక కారిడార్ తీసుకొస్తున్నాం అన్నారు. డిగ్రీ, ఇంటర్మీడియట్, హై స్కూల్ లలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేశామన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి చెక్కులు మీరే పంచుతున్నారని ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేయాలని చెప్పాలన్నారు. 10 ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ పట్టణంలో కేవలం 120 ఇల్లు కట్టిందన్నారు. నియోజకవర్గంలో 3500 ఇల్లు సంవత్సరానికి ఇస్తే వాళ్ళు 10 ఏళ్లలో 443 ఇచ్చారన్నారు. మనం చేస్తున్న ప్రతి కార్యక్రమం చెప్పాలన్నారు. అనంతరం హుస్నాబాద్ కు మంజూరైన 150 పడకల ఆసుపత్రి స్థలం కోసం ప్రస్తుత ప్రభుత్వం హాస్పటల్ పరిసర ప్రాంతాలలో స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి, బొలిశెట్టి శివయ్య, బంక చందు తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.





## లారీల కోసం రోడ్డెక్కిన రైతులు

**కొల్చారం (ప్రజాజ్యోతి) :** పది రోజుల క్రితం తూకం వేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తరలించకపోవడంతో అకాల వర్షాలకు మొలకలు వస్తుందని రంగంపేటలో బుధవారం రంగంపేట, పైతర కోనాపూర్, తుక్కాపూర్ వైమందాపూర్ గ్రామాలకు చెందిన రైతులు మెదక్ సంగారెడ్డి ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తీసుకెళ్లిన లారీలు వారం పది రోజులు గడుస్తున్న తిరిగి రావడం లేదని దీంతో ధాన్యం తరలింపులో జాప్యం జరుగుతుందని అకాల వర్షాల కారణంగా తూకం వేసిన ధాన్యం బస్తాలలో వడ్లు మొలకలు వచ్చి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు గంటపాటు మెదక్ సంగారెడ్డి ప్రధాన రహదారిపై రంగంపేట సహకార సంఘం వద్ద ధర్నా నిర్వహించారు కొల్చారం తహసీల్దార్ శ్రీనివాసాచారి, ఎస్సై మహమ్మద్ గౌస్ రంగంపేట కు చేరుకొని లారీలు వచ్చేలా చూస్తామని తూకం వేసిన ధాన్యం వెంటనే మిల్లర్లకు తరలిస్తామని రైతులకు నచ్చజెప్పి ఆందోళన విరమింప చేశారు.



## టిడిపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**కొల్చారం మే 22(ప్రజా జ్యోతి):** టిడిపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మెదక్ పార్లమెంట్ కన్వీనర్ నర్సాపూర్ అసెంబ్లీ ఇన్చార్జి ఎండబెట్ల మల్లేష్ గౌడ్ అన్నారు. మెదక్ పార్లమెంట్,నర్సాపూర్ అసెంబ్లీ పరిధిలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ నాయకుల సమావేశాన్ని టిడిపి జిల్లా సీనియర్ నాయకులు రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ అసెంబ్లీ ఇన్చార్జ్ ఎండబెట్ల మల్లేష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప లో 27, 28, 29 తేదీలలో మూడు రోజులపాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహిస్తున్న 44 వ టీడీపీ మహానాడు సభకు తెలంగాణ నుండి మెదక్ పార్లమెంట్ పరిధిలో ని నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో తరలి వెల్లనున్నట్టు మల్లేష్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో టిడిపి పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామని అన్నారు. టిడిపి పార్టీ అంటే బడుగు బలైన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన పార్టీ టీడీపీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ తిరిగి పుంజు కుంటుందని టీడీపీ మెదక్ పార్లమెంట్ కన్వీనర్ ఎండబెట్ల మల్లేష్ గౌడ్ దిమా వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కీర్తిశేషులు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. తెదేపాను బలోపేతం చేస్తూ గ్రామ గ్రామాన రానున్న స్థానిక ఎన్నికలలో తెదేపా జెండా ఎగరేస్తామని స్పష్టం చేశారు. మండల్ అధ్యక్షులు రామస్వామి గౌడ్,దుంపల మల్లేష్, దమ్ము యాదగిరి, శ్రీహరి రావు, తదితరులు ఉన్నారు.

## అకాల వర్షాలకు తడిసిన ప్రతి వడ్ల గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది ...

**మనోహరాబాద్, మే 21 ( ప్రజా జ్యోతి ) :** అకాల వర్షంతో తడిసి ముద్దయిన వడ్లను మనోహరవ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, బుధవారం దండుపల్లి వద్ద వరి కోత కోసి ఎండాకారబోసిన రైతుల వడ్లను పరిశీలించారు. వర్షానికి తడిసిన వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్య పడవద్దు అని రైతులకు ధైర్యం చెప్పి అకాల వర్షాలకు తడిసి ముద్దయిన వడ్లను త్వరలోనే ప్రభుత్వం కొనుగోలు చేసి తగ్గిన రేటు ఇచ్చే విధంగా ప్రభుత్వం చూస్తుందని దండుపల్లి ఐకెపి సెంటర్ వద్ద రైతులతో తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ధైర్యం చెప్పారు భగవంతుని ప్రకృతి వైఫల్యం వల్ల వర్షం కురవడం దురదృష్టకరమని రైతులను ఓదార్చారు. వీలైనంత త్వరగా ప్రభుత్వం వడ్లను కొనుగోలు చేస్తుందని తెలిపారు.



# గొప్ప సంఘసంస్కర్త బిఆర్ అంబేద్కర్





**మెదక్ (ప్రజాజ్యోతి ):** మెదక్ జిల్లా చిన్న శంకరం పేట మండలం గజగట్లపల్లి గ్రామంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డిలతో కలిసి మాజీ మంత్రి హరీష్ రావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గవ్వలపల్లి చౌరస్తా నుండి గజగట్లపల్లి వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. అంబేద్కర్ గొప్ప సంఘసంస్కర్త మంచి న్యాయవాదని హరీష్ రావు పేర్కొన్నారు..దేశ గమనాన్ని మార్చడంలో ఆయన పాత్ర ఎనలేనిది అన్నారు.సమాజంలో నెలకొన్న అజ్ఞానం అంధకారం తీర్చుకుంటూ జ్ఞానపు వెలుగులను విరిజింబిన ప్రపంచ మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ముందు చూపు వల్లే దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో శంకరంపేట మండల పార్టీ మండల అధ్యక్షులు పట్లూరి రాజు, మాజీ రైతుబంధు అధ్యక్షులు లక్ష్మారెడ్డి తాజా మాజీ సర్పంచులు మీనా రవీందర్, సుంకరి కుమార్ గౌడ్, పూలపల్లి యాదగిరి యాదవ్, మంచాల లక్ష్మణ్, సిద్దిరాములు రెడ్డి, రమేష్ నాయక్ మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, ఎంపిటిసి ప్రసాద్ గౌడ్ సొసైటీ చైర్మన్ లు అంజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు గడ్డం సురేష్, మెదక్ రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ లు మల్లికార్జున గౌడ్, జితేందర్ గౌడ్, మండల నాయకులు బండారు స్వామి బందెల ప్రభాకర్, పడాల శ్రీనివాస్, యేమ చంద్రం, వెంకటేశ, సుధాకర్ నాయక్ తోట రమేష్, దుర్గపతి, లాలు నాయక్, మురళి, ఇమ్మడి నరేష్, అత్తేలి నాగరాజు, పోతారాజు రాజు, శేఖర్, కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం

**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 21:** మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని పి ఎసిఎస్ ఆధీనంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తూకం వేస్తున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని శివ్వంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి,వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్ రెడ్డి,లు అన్నారు.బుధవారం నాడు వివిధ గ్రామాల్లోని ధ్యానం కొనుగోలు కేంద్రాలను వారు పరిశీలించారు. అకాల వర్షాల వల్ల రైతులకు నష్టం కాకుండా వెంటనే ధాన్యం తరలిస్తున్నట్లు వారు వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని చైర్మన్ వెంకటరామిరెడ్డి వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్ రెడ్డిలు మాట్లాడుతూ అన్నారు. జిల్లా అధికారుల ఆదేశాలను కూడా ఎప్పటికప్పుడు పరిగణిస్తూ రైతుల సంక్షేమం దృశ్య రైతులు పండించిన వరి ధాన్యాన్ని తాము ఎప్పటికప్పుడు తూకం వేస్తూ తరలిస్తున్నట్లు చెప్పారు.కొనుగోలు చేసిన ధాన్యం రూపాయలు రైతుల ఖాతాల్లో సకాలంలో పడే విధంగా అధికారులతో మాట్లాడి సమీక్షిస్తున్నట్లు వారు తెలిపారు. అకాల వర్షాలతో రైతులు నష్టపోవద్దని తాము ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ ఉంటే,ప్రతిపక్ష పార్టీ నాయకులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై బురద పోసే ప్రయత్నం చేస్తున్నాయని వారు ఆరోపించారు. రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పై పూర్తి నమ్మకం ఉందని వారు అభిప్రాయపడ్డారు.వారి వెంట పిఎసిఎస్ సీఈవో మధు, రైతులు కూడా ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపితానికి కొత్తవారికి అవకాశం ఇవ్వండి.

**అల్లాదుర్గం మే 21 (ప్రజాజ్యోతి) :** అల్లాదుర్గం.. మండల కాంగ్రెస్ పార్టీ బలోపితానికి కొత్తవారికి అవకాశం ఇవ్వాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. బుధవారం అల్లాదుర్గంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని, మండల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలు లో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని, కొత్తవారికి అవకాశం ఇవ్వాలని కోరారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ .. సహకారంతో కాంగ్రెస్ పార్టీ బలోపితానికి తమ వంతు సహకారం అందిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా అందరికీ అనువైన నాయకున్ని నియమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్రాజ్, అపోజిపల్లి నాగయ్య, శ్రీనివాస్, పాపయ్య, తదితరులు ఉన్నారు.

## ఇరుముడితో బయలుదేరిన హనుమాన్ మాల దీక్షా స్వాములు

**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 21:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం కొత్తపేట గ్రామంలోని హనుమాన్ సన్నిధానం దీక్షా స్వాములు ప్రముఖ పుణ్యక్షేత్రమైన చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానంలో బుధవారం నాడు దేవస్థానం అర్చకులు ప్రభురాజా శర్మ చేతుల మీదుగా ఇరుముడి కట్టించుకోవడం జరిగింది.అనంతరం హనుమాన్ మాల స్వాములు ఇరుముడితో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో ఉన్న కనకదుర్గ అమ్మవారి క్షేత్రానికి బయలుదేరడం జరిగింది.మరి కొంతమంది స్వాములు కొండగట్టు అంజన్న దైవ క్షేత్రానికి బయలుదేరారు,ఈ కార్యక్రమంలో సార సత్య గౌడ్ స్వామి,సార్ శేఖర్ గౌడ్ స్వామి, సార శ్రీనివాస్ గౌడ్ స్వామి,సార చిన్న శేఖర్ గౌడ్ స్వామి,అరవింద్ గౌడ్ స్వామి,శశి కుమార్ గౌడ్ స్వామి,నందు గౌడ్ స్వామి, స్వామి,కృష్ణ గౌడ్ స్వామి,బన్నీ గౌడ్ స్వామి,శ్రీశైలం స్వామి,యాదగిరి స్వామి,తదితర దీక్ష స్వాముల తో పాటు హనుమాన్ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,